క్లుప్తంగా

తహసీల్దార్‌గా శ్రీనివాస్

మల్హర్: మండల తహసీల్దార్‌గా పి.శ్రీనివాస్ తిరిగి గురువారం నియమితులయ్యారు. ఇక్కడ పని చేస్తున్న వై.శ్రీనివాసులును జిల్లా అధికారులు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నియమించారు. కాగా, ప్రస్తుతం భూపాలపల్లి తహసీల్దార్‌గా ఆయనను బదిలీ చేసి భూపాలపల్లి తహసీల్దార్‌గా పని చేస్తున్న పి.శ్రీనివాస్‌ను మల్హర్ మండలానికి బదిలీ చేశారు. పి.శ్రీనివాస్ గతంలో తహసీల్దార్‌గా పని చేసి ఎన్నికల్లో భాగంగా భూపాలపల్లికి బదిలీపై వెళ్లారు.

చైర్మన్ పదవికి గండె రాజీనామా

పరకాల: రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరడంతో పాటు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఓటమి చెందటంతో పట్టణంలోని శ్రీకుంకుమేశ్వరస్వామి ఆలయ చైర్మన్ పదవికి గండె వెంకటేశ్వర్లు రాజీనామా చేశారు. గత నాలుగేళ్లుగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆయన తన పరిపాలన సమయం పూర్తికాకముందే రాజీనామా చేయడంపై భక్తులు విస్మయానికి గురయ్యారు. 10 రోజుల్లో ప్రారంభం కానున్న షష్ఠి జాతర, నెల రోజుల్లో జరుగనున్న శివరాత్రి కల్యాణ మహోత్సవాలను వైభవంగా నిర్వహించాల్సిన సమయంలో ఆయన రాజీనామా చర్చనీయాంశంగా మారింది.

మిత్రుడి కుటుంబానికి చేయూత



ఆత్మకూరు: మండల కేంద్రంలో ఇటీవల పరికిరాల సౌందర్య అనారోగ్యంతో మృతి చెందగా గురువారం బాధిత కుటుంబాన్ని ఆమె కుమారుడి బాల్యమిత్రులు పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాగపురి మహేష్, బయ్య శ్రీధర్, మూల ప్రవీణ్, రేవూరి సుధాకర్‌రెడ్డి, మునుకుంట్ల సతీష్, రాసమల్ల పరమేశ్వర్, బట్టు రవి, అశోక్, మల్లేష్, సంతోష్, మోహన్‌రాజ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సురేఖకు అభినందనల వెల్లువ



దామెర: రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖకు అభినందనలు వెల్లువెత్తాయి. మండలంలోని పసరగొండకు చెందిన, గూడెప్పాడ్ ఏఎంసీ వైస్ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుడు గజ్జి విష్ణు హైదరాబాద్‌లోని సురేఖ నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

జాతీయస్థాయి కరాటే పోటీలకు శ్రీహరిణి



హసన్‌పర్తి: జాతీయస్థాయి కరాటే పోటీలకు హసనపర్తిలోని బాలికల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి శ్రీహరిణి ఎంపికైంది. నల్గొండ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో శ్రీహరిణి పాల్గొని ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించింది. ఈనెల రెండోవారంలో ఢిల్లీలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు శ్రీహరిణి అర్హత సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు సుమతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారిణిని.. హెచ్‌ఎంతో పాటు పీఈటీ నవీన్‌కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

- ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమాణస్వీకారంతో వేడుకలు
- బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ



వాజేడు: సంబురాలు చేసుకుంటున్న నాయకులు

ములుగు : ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన ధనసరి అనసూయ (సీతక్క) రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం సంబురాలు చేసుకున్నారు. కాశిందేవిపేట సర్పంచ్ అహ్మద్ పాషా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిపై బాణసంచా కాల్చారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా అభివృద్ధి చెందడం ఖాయమని అహ్మద్ పాషా అన్నారు. కార్యక్రమంలో జయాకర్, ముత్తినేని సారయ్య, నర్సింహ, అజ్మీరా సారయ్య, రమేష్, సురేష్, కిరణ్, బాబా, ఆకుతోట శంకర్, రామస్వామి, బాబా, మౌలానా, బొల్లంపల్లి సంతత్, వేణు, సదానందం గౌడ్, చిరంజీవి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

వాజేడు: తెలంగాణ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడంతో వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం సంబురాలను చేసుకున్నారు. మండల కేంద్రంలో పార్టీ జెండాలను పట్టుకుని పార్టీ శ్రేణులు రేవంత్ రెడ్డి జిందాబాద్ అంటు నినాదాలు చేశారు. హనుమాన్ సెంటర్లో బాణసంచాను కాల్చారు. సీతక్క, తుమ్మల, పొంగులేటి, శ్రీధర్ బాబుకు మంత్రివర్గంలో చోటు కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని, ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పేద ప్రజల గుండె చప్పుడు రేవంత్ రెడ్డి అవుతాడన్నారు. ప్రజలు తమకు మంచి చేసే నాయకుడిని, పార్టీని గెలిపించుకున్నారని వారికి కాంగ్రెస్ పార్టీ తరపున శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు



ములుగు : జిల్లా కేంద్రంలో..

వాసు, విక్రాంత్, ఆదినారాయణ, జగన్ బాబు, ఖాజావలి, షాబీర్ పాషా, వెంకటేశ్వర్లు, సంజీవ, రాంబాబు తదితరులు ఉన్నారు.

వెంకటాపురం(కె): మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణ సంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం కార్యకర్తలు నాయకులు స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో నాయకులు మన్నెం సునీల్, జల్లిగంపల కళాధర్, చిడెం శివ, రమేష్, ప్రకాష్, నగేష్, ఎంపీటీసీ కొండపర్తి సీతదేవి తదితరులు ఉన్నారు.

మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు

ఎస్ఎస్‌తాడ్వాయి: రాష్ట్ర మంత్రిగా ప్రమాణాస్వీకారం చేసిన సీతక్కకు మండల నాయకులు శుభకాంక్షలు తెలిపారు. హైదారాబాద్ ఎల్బీ స్టేడియంలో సీతక్క మంత్రిగా ప్రమాణాస్వీకారం చేసిన సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్, నాయకులు ఆమెను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్, జిల్లా నాయకుడు అరెం లచ్చుపటేల్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండీ ముజఫర్ హుస్సేన్, సర్పంచ్ ఇర్ప సునీల్, మాజీ ఎంపీటీసీ భత్తిని రాజు, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకన్న, పీఏసీఎస్ డైరెక్టర్లు సిద్దిరెడ్డి, మల్లయ్య, తాడ్వాయి గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్ ఉన్నారు.



ఎస్ఎస్‌తాడ్వాయి: మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటమట రఘు



నేలవాలిన పంటలను పరిశీలిస్తున్న నాయకులు

ఏటూరునాగారం: మిచాంగ్ తుపాన్ వల్ల నష్టపోయిన మిర్చి, వరి, మొక్కజొన్న, పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు కోరారు. గురువారం మండలంలోని చిన్నబోయినపల్లిలో దెబ్బతిన్న వరి పంట, తడిసిన వరి ధాన్యం మొలకలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టించి పండించిన పంటలు ప్రకృతి విపత్తుల వల్ల దెబ్బతిన్నాయన్నారు. చేతికి వచ్చిన వరి పంట ఈదురు గాలులతోకూడిన వర్షానికి నేల వాలిందని, మిర్చి తోటల్లో వర్షపు నీరు నిల్వ ఉండడంతో దెబ్బ తిన్నాయని వాపోయారు. రైతులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు, ప్రభుత్వాన్ని కోరారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో సర్వే చేయించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఖలీల్, ముక్కెర లాలయ్య, గౌస్, చేల వినయ్ పాల్గొన్నారు.

కుంకుమేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న వెంకట్‌రెడ్డి దంపతులు

పరకాల: కార్తీక మాసోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని శ్రీకుంకుమేశ్వరస్వామి ఆలయంలో కోమాళ్లపల్లి సంపత్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా పట్టణానికి చెందిన గంజి పద్మ–వెంకట్‌రెడ్డి దంపతులు భక్తులకు మహా అన్నదానం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కలకలలాడింది. ఆలయ చైర్మన్ గండె వెంకటేశ్వర్లు, ప్రధాన అర్చకుడు కోమాళ్లపల్లి నాగభూషణం శర్మ, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడి.. దుప్పి మృత్యువాత

- గ్రావిటీ కాల్వలో ఘటన..



దుప్పికి వైద్యం చేస్తున్న పశువైద్యుడు, అధికారులు

కాళేశ్వరం: కుక్కల దాడిలో ఓ దుప్పి మృత్యువాత పడింది. ఈ ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం వద్ద గ్రావిటీ కాల్వలో జరిగింది. అటవీశాఖ అధికారుల కథనం ప్రకారం దప్పులు నీరు తాగేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని గ్రావిటీ కాల్వ వద్దకు తరుచూ వస్తుంటాయి. ఈ క్రమంలో గురువారం కాల్వ సమీపంలోకి ఓ దుప్పి వచ్చింది. అక్కడే ఉన్న కొన్ని కుక్కలు దుప్పిని వెంటపడి కరిచాయి. తప్పించుకొనే క్రమంలో కాల్వలో పడిపోయిన వదలలేదు. ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుండగా దారి నుంచి వెళ్తున్న వారు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో దుప్పిని కాపాడేందుకు పశువైద్యాధికారి మల్లేష్‌కు సమాచారం ఇవ్వడంతో వెంటనే చేరుకుని వైద్యసేవలు అందించారు. అయితే గంట తరువాత దుప్పి మృతి చెందింది. దీంతో కళేబరాన్ని అటవీ ప్రాంతంలో ఖననం చేశారు. ఘటనా స్థలాన్ని రేంజర్ కమల, డీఆర్ఓ అంజయ్య, ఎఫ్‌బీఓలు తాజోద్దీన్, ప్రశాంత్ రెడ్డి, తదితరులు పరిశీలించారు.

వైభవంగా శ్రీనివాసుడి కల్యాణం

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర బజారులో కొలువైన స్వయంభూ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో గురువారం అలివేలుమంగ, పద్మావతి సమేత శ్రీనివాసుడి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు గద్దె రవి, అధ్యక్షుడు అలుగువెల్లి వీరభద్రం ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవ మూర్తులను స్థానిక సీతారామచంద్ర స్వామివారి దేవాలయం నుంచి వాయిద్యాల నడుమ పుర వీధుల గుండా ఊరేగింపుగా వేంకటేశ్వర స్వామివారి దేవాలయానికి తీసుకువచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై అలివేలుమంగ, పద్మావతి వేంకటేశ్వర స్వామి వారలను కొలువుదీర్చి అర్చకులు వేద మంత్రాలతో కల్యాణోత్సవం జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణ మహోత్సవాన్ని తిలకించిన అనంతరం పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. సాయంత్రం శ్రీ అలివేలు మంగ, పద్మావతి, వేంకటేశ్వర స్వామి విగ్రహాలను రథంపై ఊరేగించారు.

ఆడ పిల్లలపై వివక్ష తగదు

మరిపెడ రూరల్ : ఆడ పిల్లలను వివక్ష తగదని జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ అన్నారు. మండలంలోని వీరారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం 'బేటీ బచావో..బేటీ పడావో' పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి నలమాస అరుణ హాజరై మాట్లాడారు. పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ఆడపిల్లలకు రక్షణ కరువైందని, వారి పట్ల లింగ వివక్ష చూపుతున్నారని, ముందుగా తల్లిదండ్రులు పిల్లల పట్ల వివక్ష చూపకూడదన్నారు. బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. హెల్ప్‌లైన్ నంబర్లు 1098, 181, డయల్–100, 1930 గురించి పిల్లలకు వివరించారు. అనంతరం చిన్నారుల పోషకాహారం, ఫలహారం పంపిణీ చేశారు.

పండ్లు పంపిణీ

కేసముద్రం : ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి ఆలయంలో స్వాములకు కాంగ్రెస్ పార్టీ ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్ పండ్లను పంపిణీ చేశారు.

పోలీసుల ముమ్మర తనిఖీలు



వాజేడు: కారును సోదా చేస్తున్న పోలీసులు



వెంకటాపురం(కె): తనిఖీ చేస్తున్న పోలీసులు

వాజేడు: మండల పరిధిలోని 163 నంబర్ జాతీయ రహదారిపై వాజేడు, పేరూరు ఎస్సైలు వెంకటేశ్వర్ రావు, రమేష్, సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బందితో కలిసి గురువారం వాహన తనిఖీలను నిర్వహించారు. వాజేడు ఎస్సై వెంకటేశ్వర్ రావు మండల పరిధిలోని మండపాక గ్రామ సమీపంలో హైవేపై ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు. పేరూరు ఎస్సై రమేష్ కడేకల్ గ్రామం వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ప్రధానంగా ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే వాహనాలతోపాటు అటు వైపు వెళ్తున్న ప్రతీ వాహనాన్ని నిశితంగా పరిశీలించారు. వివరాలు నమోదు చేసుకున్నారు.

కొత్తపల్లి క్రాస్ రోడ్ వద్ద..

వెంకటాపురం(కె): మండల పరిధిలోని సూరవీడు పంచాయతీ విజయపూరి కాలనీ సమీపంలోని కొత్తపల్లి క్రాస్ రోడ్డు వద్ద వెంకటాపురం ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో గురువారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాపురం మండల కేంద్రానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నుంచి, వాజేడు మండలాల నుంచి వచ్చి వెళ్లే వాహనాలను పరిశీలించారు. అనుమానిత వ్యక్తులు తారస పడితే వారి పూర్తి సమాచారాన్ని సేకరించి పంపించారు. కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

కంకాలమ్మ జాతర కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రమేష్, తదితరులు

మల్హర్: కొమురం భీం జిల్లా కాగజ్‌నగర్ పరిధిలోని కొటల మండలంలో నిర్వహించే కాంకాలమ్మ జాతరకు సంబంధించిన కరపత్రం, వాల్ పోస్టర్లను మండల కేంద్రం తాడిచర్లలో మేదరి సంఘం జిల్లా అధ్యక్షుడు గైని రమేష్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. కొటల మండల కేంద్రంలో ఎత్తయిన గుట్టపై ఉన్న మహేంద్రుల ఆరాధ్యదైవం కంకాలమ్మ ఆలయంలో ఈనెల 10న నిర్వహించే జాతరకు జిల్లాలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. జిల్లా ప్రచార కార్యదర్శి రేపాల శంకరయ్య, మండల ప్రధాన కార్యదర్శి రేపాల రాజశేఖర్, మంథని మండల అధ్యక్షుడు రెడ్డి రాజయ్య, కాటారం కోశాధికారి రేపాల రాజేశ్వర్, రేపాల బాణయ్య, అశోక్, సారయ్య పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి



బరువును కొలుస్తున్న సూపర్‌వైజర్ జయప్రద

చిట్యాల: గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జయప్రద అన్నారు. గురువారం మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, పిల్లలు బరువులు, ఎత్తులు సరి చేసుకుంటూ సమతుల్య ఆహారం తీసుకోవాలని కోరారు. ప్రతి నెలా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. రక్తహీనత తగ్గకుండా కూరగాయలు, చిరుధాన్యాలు, పండ్లు, పాలు సమయానికి తీసుకోవాలని సూచించారు. ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు బాలామృతం రోజుకు వంద గ్రాముల చొప్పున రెండుసార్లు అందించాలని తెలిపారు. అనంతరం బాలింతల చేత హ్యాండ్ వ్యాష్ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రజిత, ఆయా కోమల తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అందజేత



సెల్‌ఫోన్లు అప్పగిస్తున్న ఎస్సై దేవేందర్

శాయంపేట : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు వ్యక్తులు ఇటీవల సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ అప్లికేషన్ ఆధారంగా పోలీస్‌లు స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు. ఎస్సై దేవేందర్ తెలిపిన ప్రకారం.. తహరాపూర్ గ్రామానికి చెందిన కొమ్ముల సమ్మయ్య, పోచారం గ్రామానికి చెందిన కొలెపాక రాకేష్, శాయంపేట గ్రామానికి చెందిన అకినపల్లి అరుణ్‌కుమార్ ఇటీవల సెల్‌ఫోన్‌లు పొగొట్టుకొని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ–కాప్స్ రైటర్ రతిష్ సీఈఐఆర్ అప్లికేషన్ గురించి బాధితులకు వివరించగా వారు మొబైల్ వివరాలు నమోదు చేశారు. ఐటీకోర్ సాయంతో ట్రేస్ చేసి సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

బాలకార్మిక వ్యవస్థను రూపుమాపాలి



అవగాహన కల్పిస్తున్న బీసీఐ సిబ్బంది

శాయంపేట : బాలకార్మిక వ్యవస్థను రూపుమాపాలని బీసీఐ సమన్వయకర్త తిరుపతి అన్నారు. ప్రజ్వల్ ఎఫ్‌పీసీఎల్, బీసీఐ ప్రాజెక్టు వారు మండలంలోని నేరేడుపల్లిలో గురువారం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బాల కార్మిక చట్టం ఐఎల్ఓ 138 ప్రకారం 14 సంవత్సరాలలోపు పిల్లలతో వ్యవసాయ పనులు చేయించొద్దని అన్నారు. 15 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులు పురుగుల మందు పిచికారి చేసే సమయంలో ఆ ప్రాంతానికి వెళ్లొద్దని, అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉందన్నారు. తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపించాలని కోరారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం సుచరిత, బీసీఐ ఫీల్డ్ ఫెసిలిటేటర్ షేక్ గౌస్, సునీల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివలింగ ప్రతిష్ఠాపన మహోత్సవం



కమలాపూర్ : శివలింగ ప్రతిష్ఠాపన చేస్తున్న వేదపండితులు



దామెర : యంత్రస్థాపన నిర్వహిస్తున్న పండితులు

కమలాపూర్: మండలంలోని ఉప్పల్ చిన్నచెరువు మత్తడి ప్రాంతంలో నిర్మించిన శ్రీ మహాలింగమయ్యస్వామి దేవస్థానంలో గురువారం శివలింగ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన దేవతాలింగ జీర్ణోద్ధారణ పూర్వక నూతన గణేశ, సుబ్రహ్మణ్య, నవగ్రహ, వీర బ్రహ్మేంద్ర, ఆంజనేయ, సాయినాథ, శిలావృష స్తంభ, శిఖర, ధ్వజస్తంభ, పార్వతీ సహిత అష్టోత్తర శత (108) శివలింగ ప్రతిష్ఠ మహా కుంభాభిషేక మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా చేపట్టారు. అంతకుముందు నిత్యనిధి, ప్రసాద ప్రదక్షిణ, ఆలయ ప్రవేశం, పీఠపూజ, గర్భన్యాసం, రత్నన్యాసం, యంత్రన్యాసం, నిత్యాప్రాసన, రుద్రహవనం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పూసాల ప్రకాశం, అర్చకులు, వేద పండితులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

దామెరలో..

దామెర: మండలంలోని వెంకటాపూర్‌లో శివాలయ ప్రతిష్ఠాపన మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా ఉదయం యంత్ర ప్రతిష్ఠాపన, విగ్రహప్రతిష్ఠ, ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య మహోత్సవం నిర్వహించారు. అనంతరం అర్చన, అభిషేకాలు నిర్వహించి దూపదీప నైవేద్యాలు సమర్పించారు. వేడుకలకు మండల వ్యాప్తంగా శివభక్తులు అధిక సంఖ్యలో హాజరై శివుని కృపకు పాత్రులయ్యారు. మహిళలు పెద్దెత్తున తరలిరావడంతో ఆలయ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయ కమిటీ చైర్మన్ పున్నం సంపత్, కమిటీ సభ్యులు బాబురావు, శ్రీధర్, కైలాష్, అంకూష్, సంపత్‌కుమార్, నాగరాజు, రజినీకాంత్, రాజు, సదాశివుడు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న జగదీశ్వర్

కమలాపూర్: మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిభాపూలే పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు హుజూరాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం పరీక్ష ప్యాడ్లు అందించారు. ఈ సందర్భంగా ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాలలో 103 మందికి, ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో 73 మంది చొప్పున మొత్తం 176 మంది విద్యార్థులకు ట్రస్ట్ నిర్వాహకుడు గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డ్ టీచర్) పరీక్ష ప్యాడ్లు అందించారు. ట్రస్ట్ నిర్వాహకుడు జగదీశ్వర్ మాట్లాడుతూ.. ప్రతి ఏడాది ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.2 లక్షల విలువ గల పరీక్ష ప్యాడ్లను పదో తరగతి విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాళ్లు ఓదెల మల్లయ్య, ప్రఫుల్లాదేవి, బోధనా సిబ్బంది, హెచ్‌ఎం పవన్‌కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏనుగల్‌తండాలో వైద్యశిబిరం



రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి అలేఖ్య

నర్సంపేట రూరల్ : కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండలంలోని ఏనుగల్‌తండాలో సర్పంచ్ బానోత్ స్వాతి ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా భాంజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఇటుకాలపల్లి వైద్యాధికారి అలేఖ్య తండావాసులను పరీక్షించి మందులు అందజేశారు. విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉన్న నేపథ్యంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం శ్రీలత, ఆశా వర్కర్ సరోజన, తదితరులు పాల్గొన్నారు.